ఓటును విధిగా సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 16, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున జరిగే శాసన సభ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తన ఓటును విధిగా సద్వినియోగం చేసుకోవాలని, అందుకు అధికారులు తమ వంతు చైతన్య పర్చాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సూచించారు. గురువారం సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా స్వీప్, నోడల్ అధికారులు, సెక్టోరల్ తదితర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 100 శాతం పోలింగ్ జరిగేలా అధికారులు ఓటర్లను ఓటు వినియోగం చేసుకునేలా చైతన్య పర్చాలన్నారు. రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్స్, కాలనీలు, మున్సిపాలిటీలలో, పరిశ్రమలలో, అన్ని సంస్థలలో ఓటరు అవేర్ నెస్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వాహణకు మేనేజ్‌మెంట్‌లో ఒకరిని నోడల్ అధికారిగా నియమించాలని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, రిజిస్టార్ నిర్వహించాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్‌రెడ్డి, సెక్టోరల్ అధికారులు, సిఎస్ఆర్ క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.

తండాలపై దాడి.. నాటు సార పట్టివేత

జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని తోప్యానా యక్ తండడా, రామచంద్రా నాయక్ తండాలలో గురువారం ఎక్సైస్ పోలీసులు దాడులు నిర్వహించారు. తండాల్లో జరిపిన దాడుల్లో 4200 లీటర్ల ఎఫ్‌జివాష్, 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలో 60 లీటర్ల గోవా మధనయంను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ సిఐ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. తానిఖీల్లో సిఐలు అశోక్‌కుమార్, మోహన్ కుమార్, బి.అశోక్‌కుమార్, ఎస్ఐలు రమేష్, గిరి అంజయ్య, పృథ్వీరాజ్, అనిల్, హెడ్ కానిస్టేబుల్‌లు యాదయ్య, హాలీం, కినస్టేబుల్‌లు అంజిరెడ్డి, రమేష్, రామారావు, అనిల్, శాంత పాల్గొన్నారు.

నాటుసారాను రోడ్డుపై పారబోస్తున్న దృశ్యం

పోలింగ్ బూత్‌లలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి

పోలింగ్ బూత్‌లలో వసతులకు ముమ్మర ఏర్పాట్లు

రామాయంపేట మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్యా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గురువారం నాడు రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి, గొల్పర్తిలలోని పోలింగ్ బూత్‌ల లో ఏర్పాటు చేస్తున్న వసతులను స్థానిక మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో 14 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అందులో మూత్రశాలలు లేని చోట కొత్తవి నిర్మిస్తున్నామని, ఉన్నచోట వాటిని రిపేర్ చేస్తున్నామన్నారు. అందుకోసం సంబంధిత ఏఈ, కాంట్రాక్టర్‌లతో కలిసి పర్యవేక్షిస్తున్నామన్నారు. అంతే కాకుండా బూత్‌లలో నీటి వసతి, పంటరూములను సైతం ఏర్పాటు చేస్తున్నామని ఆమె వివరించారు.

జహీరాబాద్ ఎమ్మెల్యే బరిలో 22 మంది అభ్యర్థులు

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్

బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున జరుగనున్న శాసన సభ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లి స్థానం నుంచి 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్థానానికి మొదటల్లో 30 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్‌లు సరైన వివరాలతో లేకపోవడంతో (ఆగం ప్రమపీల, బేగరి సిద్దన్న) నామినేషన్‌లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తరస్కరించారు. 28 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉండగా ఉపసంహరణ చివరి రోజున 6 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. చివరగా ఎన్నికల బరలో 22 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ తరఫున డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, బిఆర్ఎస్ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, భారతీయ జనతా పార్టీ తరఫున సి రామచంద్ర రాజనర్సింహా, బిఎస్‌పి తరఫున జంగం గోపిలు పోటీ పడుతుండగా చిన్నా చిట్కా రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ మారు జరుగుతున్న ఎన్నికల్లో అధిక శాతం మంది అభ్యర్థులు విద్యావంతులు ఉండటం విశేషమని చెప్పవచ్చు.

బిజెపి అభ్యర్థి రామచంద్ర రాజనర్సింహా

బిఎస్‌పి అభ్యర్థి జంగం గోపి

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు వీరే

గుర్తులను కేటాయించిన ఎన్నికల అధికారి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : శాసన సభ ఎన్నికల్లో భాగంగా సిద్దిపేట అసెంబ్లీ నుంచి 21 మంది అభ్యర్థులు తలపడుతున్నారు. గతంలో ఎన్నుడూ లేని విధంగా ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు భారీగా నామినేషన్లు దాఖలు చేసి బరిలోకి దిగారు. 21 మంది అభ్యర్థులు బరిలోకి దిగడంతో అభ్యర్థులకు ఎన్నికల అధికారి గుర్తులను కేటాయించా రు. నియోజకవర్గంలో 21 మంది అభ్యర్థులు బరిలోకి దిగడంతో రెండు ఇవిఎంలు(రెండు బ్యాలెట్ యూనిట్లు)విని యోగించాల్సిన పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ నుంచి మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు(కారు) కాంగ్రెస్ పూజల హరికృష్ణ (హస్తం), బిజెపి దూది శ్రీకాంత్‌రెడ్డి (కమలం), బిఎస్‌పి చక్రధర్ గౌడ్(ఎనుగు)లు బరిలోకి దిగారు. కాగా ఎదుల నరసింహ్మారెడ్డి భారత చైతన్య యువజన పార్టీ (గన్నా కిసాన్) బాబు ధర్మస మాజ్ పార్టీ(టార్చీలైట్), బాబుదుర్గయ్య ఇండియా ప్రజాబంధు పార్టీ(ట్రంఫెట్), పటారికారి నాగరాణి అబాద్ పార్టీ(సీసీటీవీ కెమెరా), లింగం స్వతంత్ర(అగ్గిపెట్టె), అంజనేయులు స్వతంత్ర(కంప్యూటర్), గుమ్మడి శ్రీశైలం స్వతంత్ర(ఉంగరం), సంతోష్‌కు మార్ స్వతంత్ర(గ్యాస్ స్టా), ప్రతాప్‌రెడ్డి స్వతంత్ర(కంప్యూటర్ మౌస్), శంకర్ స్వతంత్ర(మైకు), సాయికుమార్ స్వతంత్ర (చపాతిరోలర్), రామకృష్ణ స్వతంత్ర(హార్మోనియం), నర్సింహ్మారెడ్డి స్వతంత్ర(కోటు), మల్లయ్య స్వతంత్ర (టెలివిజన్), రజినీకర్ స్వతంత్ర(పుట్ బాల్), శ్రీనివాస్ స్వతంత్ర(రోడ్ రోలర్), శ్రీకాంత్ స్వతంత్ర(రబ్బర్ స్టాంప్)లు బరిలోకి దిగారు.

ప్రతిపక్షాలకు ఒక ఎజెండా లేదు.. భూతులు మాట్లాడం తప్ప

బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందింది
రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖమంత్రి హరీష్‌రావు

నర్సాపూర్, నవంబర్ 15, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలకు ఒక ఎజెండా లేకుండా పోయిందని భూతులు మాట్లాడం తప్ప వారికి అభివృద్ధి చూడటం లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈసభలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకనే తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తు వారికి 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా, పంటల పెట్టుబడి వంటి సంక్షేమ పథకాలనుఅందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎరువలు కోసం పంటల పెట్టుబడికోసం కరెంటు కోసం రైతులు నానా విదాల అష్ట కష్టాలు పడారన్నారు. కాగా ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధితో పాటు అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడవ సారి అధికారంలోకి తీసుకువచ్చి కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేయవల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్రం కటిక చీకటి మయం అవుతుందన్నారు. ఈమేరకు నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీతారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గాన్ని సిఎం కెసిఆర్ తనకు అత్యంత సన్నిహితేడైనందున నియోజకవర్గ అభివృద్ధి కోసం అత్యధికంగా నిధులు కేటాయించారన్నారు. ఈమేరకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. కాగా నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డితో కలిసి ఇద్దరం నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికోసం కృషి చేస్తామన్నారు. నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అండదండలతో సిఎం కెసిఆర్ నర్సాపూర్ ఎమ్మెల్యే టికెట్టు ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి నర్సాపూర్ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ మేరకు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నందున తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంల్లో రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డి, రఘుత్తోంరెడ్డి, జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలతశేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, ఫైడి శ్రీధర్‌గుప్త, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగచంద్ర శేఖర్, నాయకులు సత్యంగౌడ్, మాచునూరి మల్లేష్‌యాదవ్, బిక్షపతి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

సామాజిక వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి హరీష్‌రావు

ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు

జహీరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త: సామాజిక వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని బసవ ఫంక్షన్ హాల్‌లో సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళన సభకు మంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో ప్రభుత్వాలు చేయని అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలకు స్థలాలతో పాటు భవనాలను నిర్మించిందని గుర్తు చేశారు. జహీరాబాద్ పట్టణంలో ఆజీ ఉపప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని నిర్మిస్తామని హామి చేశారు. బుద్ధిష్టుల కొరకు పట్టణంలో స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మిస్తామన్నారు. ముస్లింటకు 5 ఎకరాలు స్మశాన వాటిక కొరకు కేటాయించామన్నారు. బిఆర్ఎస్ మరో మారు అధికారంలోకి దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందచేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ అసైన్ భూములకు పట్టాలు అందిస్తామన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై వివరించారు. సమావేశంలో ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎస్సీ కార్పోరేషన్, టిఎస్ ఐడిసి, డిసిఎంఎస్, సిడిసి చైర్మన్లు వై నరోత్తం, మహ్మద్ తన్వీర్, మల్కాపురం శివకుమార్, ఉమాకాంత్ పాటిల్, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి మంత్రి హరీష్‌రావు

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి చెందారని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ గిరిజన ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. గిరిజనుల అభివృద్ధికి కోట్లాది రూపాయలను వ్యయం చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి అయ్యేలా సహకరించామన్నారు. జహీరాబాద్‌లో 65లక్షలు వ్యయంచేసి బంజారా భవన్‌ను నిర్మించామన్నారు. మొగుడంపల్లి మండల కేంద్రంలో 6 కోట్లతో బాలికల గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. మాజీ ఎంపి ప్రొఫోసర్ సీతారాం నాయక్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిసిబి డైరెక్టర్ కిషన్ పవార్, బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్, సర్పంచ్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

గర్భగుడిలోకి ఈ నీటి గుహ నుంచే వెళ్లాలి(ఫైల్)

ఉగ్రనరసింహుడిని ఆలయంలో కొనసాగుతున్న మరమ్మత్తులు

-గుహలో 600 మీటర్ల లోన కొలువున్న నరసింహుడు
-నీటిగుండా వెళ్లి తడిబట్టలతోనే దైవదర్శనం
-వేలల్లో గబ్బిలాలు-ఇబ్బందిపడలేదు ఎవ్వరూ

న్యాల్‌కల్ నవంబరు 16, ప్రభాతవార్త

ఆ ఉగ్రనరసింహుడిని దర్శించుకునాలంటే 6వందల మీటర్ల దూరం (గుహ) వరకు నీటి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. 4అడుగుల మేర ఎల్లవేళలా ప్రవహించే ఆ నీటిలో మునకలేస్తూ, నరసింహుడిని స్మరిస్తూ భక్తిప్రపత్తులతో భక్తులు దైవదర్శనానికి వెళుతూ ఉంటారు. మన ఇండ్లలో, ఇంటి ఆవరణలో ఒక గబ్బిలాన్ని చూస్తూనే భయంతో గంతులు వేయడం చూస్తూ ఉంటాం, కాని ఈ గుహలోని గొడలపై వందల సంఖ్యలో గబ్బిలాలు వేలాడుతూ ఉంటాయి. వందల ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయంలో దర్శనానికి వెళ్లే భక్తులు ఏఒక్కరూ గబ్బిలాలతో ఇబ్బందులు, అవస్థలు పడ్డ దాఖలాలు కాని, నీటి విషసర్పాలు కానరావడం కాని జరగలేదంటే ఈ ఉగ్రనరసిం హున్ని కృప భక్తులపై ఏమేర ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ఆలయ చరిత్ర...

న్యాల్‌కల్ మండలానికి సరిహద్దున గల కర్ణాటలోని బీదర్ పట్టణంలోని లక్ష్మినరసింహ ఆలయ చరిత్రను పరిశీలిస్తే...సత్ యుగంలో దండకారణ్యంగా పిలువబడే ఆ ప్రాంతంలో ఝరాసురుడనే రాక్షసుడు (శివభక్తుడు) శివారాదనకై భూమి నుంచి 2వందల ఫీట్ల లోతులో ఓ ప్రత్యేక గుహను త్రివ్విం చుకుని అందులో శివలాంగాన్ని ప్రతిష్టించి అనునిత్యం ప్రత్యేకంగా శివా రాధన చేసేవాడు. ఝరాసురుడు శివభక్తుడైనా స్వాభావరీత్య రాక్షసుడైనందున హరి భక్తులను అనునిత్యం అవస్థలకు గురిచేస్తూ నానా ఇబ్బందులు సృష్టిస్తూ ఉండేవాడు. తన భక్తుల విన్నపం, కోరిక మేరకు ఈ గుహలోకి నరిసింహుడు ఉగ్రరూ పం ధరించి ఝరాసుడితో యుద్ధం చేస్తూ అతన్ని వధించే తరుణంలో అతని శివభక్తికి ముగ్ధుడై ఓ వరాన్ని కోరుకోమని నరసింహుడు అనుగ్రహించాడు. అప్పుడు ఝరాసు రుడు ఇలా కోరుకోసాగాడు..."ఉగ్రరూపాన్ని వదిలి శాంతి రూపంలో ఇక్కడే కొలువై ఉండాలని, నీ నామం కాంటే ముందు తన నామం ఉండాలని, ఇక క్కడికి వచ్చే వారు తన పేరును ముందుగా తలచుకోవాలని ఆ రాక్షసుడు వేడుకోగా కరుణామయుడైన నరసింహుడు అందుకు సమ్మతించిన అప్పటికప్పుడు అక్కడ ఝరా (నీరు)ను వదిలి ఈ గుహనిండా నిండేలా చేశాడు. నాటి నుంచి ఆలయానికి ఝరా నర్సింహుడుగా నామకారణం కాగా రాను రాను ఝర్నా నర్సింహాగా పేరు స్థిరపడింది. దర్శనానికి వచ్చే భక్తులు ముందు ఝరా (నాటిని) తాకుతూ నీటిలో నుంచి సుమారు 6వందల అడుగులు వేస్తూ దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. 7 మూలమలుపులు గల ఈ గుహలో ప్రయాణం (దర్శనానికి) తీయని అనుభూతిని కల్గించడంతో పాటు బహుసరదాగా ఉంటుంది. రాక్షసుడి కోరిక మేరకే ఎల్లకాలం అక్కడ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీటి గుండా వెళ్లి శాంతిస్వరూపుడైన నరసింహుడిని, అక్కడే ఝరాసురుడితో ప్రతిష్టించిన శివలింగాన్ని భక్తులు పూజిస్తూ ఉంటారు. శనివారం భక్తుల దర్శనాలతో ఆలయం కిటకిటలాడింది. వేసవి సెలవు కావడం, నరసింహునికి ఇష్టదినమైన శనివారం కలిసి రావడంతో రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు (తెలు గువారు) వందల సంఖ్యల్లో వాహనాల్లో చేరుకుని దర్శనం చేసుకున్నారు. ఈ ఆలయానికి అనునిత్యం ఆయా రాష్ట్రాలనుంచి (ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక) భక్తులు వచ్చి దైవదర్శనం చేసుకుంటూ ఉంటారు. కొత్తగా వివాహమైన జంట విధిగా ఆలయానికి చేరు కుని దైవదర్శనం చేసుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. అనునిత్యం వేల సంఖ్యలో భక్తులు వచ్చే ఈ ఆలయంలో నిత్యాన్నదానం, నిత్యం ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.

ఆలయంలో స్వయంభూవు లక్ష్మీనర్సింహాస్వామి విగ్రహ దృశ్యం (ఫైల్)

తండ్రి ఎన్నికల బరిలో..తనయుడు జనంలో..!

హుస్నాబాద్ నియోజకవర్గంలో దుమ్మురేపుతున్న కారు
మనసున్న మా రాజు మా నాన్న : సతీష్‌కుమార్ తనయుడు ఒడితెల ఇంద్రనీల్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో సతీష్‌కుమార్ తనయుడు ఇంద్రనీల్ ప్రచారం దృశ్యం

హుస్నాబాద్, నవంబరు16, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్‌కుమార్ ఎన్నికల బరిలో నిలువగా అతనికి తోడుగా తనయుడు వొడితెల ఇంద్రనీల్ అన్నీతానై కదనరంగలోకి దూకి మానాన్న మనసున్న మా రాజు అని ఇక్కడి ప్రజలను తన కళ్ళలో పెట్టుకుని చూసుకుంటాడని చెబుతూ ఈ మారు కూడా తన తండ్రి సతీష్‌కుమాన్‌ను ఆదరించాలని ప్రజలను వేడుకుంటూ ప్రచారం సాగిసుతున్నారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలంలో ప్రచారాన్ని ఉవ్వెత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా మండంలోని పరివేద, నకిరెకొమ్ముల, శ్రీరాములపల్లి, తీగలకుంట్లపల్లి అనుబంధ గ్రామాలైన సమారపల్లి, గొట్లమిట్ట, నారాయణపూర్, వరుకోలు, రాంచంద్రాపూర్, ఎర్రకుంటపల్లి, చెంచల్‌చెరువుపల్లి, వింజపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ప్రజల మన్ననలు ఉండాలని వేడుకున్నారు, ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ సంక్షేమపథకాలు, అభివృద్ధి పథకాలను చూసి ప్రజలకు చేస్తున్న మేలును మరవకుండా సతీష్‌కుమార్‌ను మూడవసారి కూడా ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో పూర్తిగా వెనకడిపోయిన తెలంగాణ ప్రాంతానికి సాగునరుతో పాటు తాగునీరును అందించడమే కాకుండా ఇరవైనాలుగు గంటలు నిరంతరంగా విద్యుత్‌సరఫరాను ఇస్తున్న తీరుతో పచ్చగా కలకలాడుతున్న పర్లను చూసి సతీష్‌కుమార్‌కు అండగా నిలవాలని కోరుకుంటూ సతీష్‌కుమార్ విజయం సాధించాక ఇంకా మెరుగైన అభివృద్ధిని సాధిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ముందు వరసలో నిలుపుతారని ఇంద్ర నీల్ ప్రకటించారు. కోహెడ మండలంలోని పలు గ్రామాల్లో దాదాపు 150మంది వరకు బిఆర్ఎస్‌కు చెందిన గులాబీ కండువాను కప్పుకుని పార్టీలో చేరారు.

అరాచక పాలనను తరిమేద్దాం.. ధర్మంవైపు నిలబడదాం

బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు పాలిస్తే శ్రీలంకగా తెలంగాణ
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్

రామచంద్రాపురం, నవంబరు 16, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఇచ్చే పైసలతో రాష్ట్రంలో డబుల్ బెడ్ రూంలు, ఆసుపత్రులు కట్టారని, నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ మండిపడ్డారు. అరాచక పాలనకు చమరగీతం పాడి ధర్మం వైపు ఇలబడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం పట్టణంలోని నండే మార్కెట్‌లో బిజెఇప బహిరంగ సభకు ఎంపి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పటాన్‌చెరు పట్టణానికి హెలికాప్టర్‌లో చేరుకున్న బండి సంజయ్, బిజెపి అభ్యర్థితో కలిసి నేరుగా పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి నివాసానికి చేరుకుని అసంతృప్తి నేతలకు బుజ్జిగించి సముదాయించారు. అక్కడి నుంచి సభకు చేరుకున్న బండి సంజయ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ అధిష్టానికి పైసలు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నారని ప్రసంగాన్ని ఆరంభించారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రోరైలు విస్తరణకు కృషి చేస్తామన్నారు. కేసిఆర్, కాంగ్రెస్ పార్టీలు కూర్చుని 6 గ్యారంటీ పథకాలు సృష్టించారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వస్తే మరో శ్రీలంకగా తెలంగాణ మారడం తథ్యమన్నారు. పోడు భూముల కొరకు, నిరుద్యోగుల కొరకు కొట్లాడితే తమపై కేసులు పెట్టారని మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి రాగానే బిసి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మైనార్టీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేస్తూ వస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. సాలు దొర... సెలవు దొర.. సాలు మహిపాల్...సెలవు మహిపాల్ అటే బండి సంజయ్ నినాదాలిచ్చారు. కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న టిపిటిఎఫ్ జిల్లా, రాష్ట్ర నాయకులు

బకాయి బిల్లులను విడుదల చేయాలి

టిపిటిఎఫ్ జిల్లా, రాష్ట్ర కమిటి బాధ్యులు

పాపన్నపేట, నవంబరు 16, ప్రభాతవార్త: బకాయి పడ్డ బిల్లులను వెంటనే మజూరు చేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, అపిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట రామిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలల్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని యూసుఫ్‌పేట, పాపన్నపేట, చీకోడ్, కొంపల్లి, లింగాయపల్లి, నార్సింగి, కొడపాక, నాగ్సాన్‌పల్లి పాఠశాలలను సందర్శించినట్లు పేర్కొన్నారు ఆగిపోయిన పదోన్నతులను, బదిలీల ప్రక్రీయను వెంటనే చేపట్టాలని, టిఆర్జి ద్వార ఉపాధ్యానియామకాలు చేపట్టాలని, జిపిఎఫ్ పార్ట్ పైనల్ లోన్లు పిఆర్సీ బకాయిలు, మెడికల్ రియంబర్స్‌మెంట్ బకాయిలు, సరెండర్ బిల్లులు, పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, మండల అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గ భవాని ఆలయ వార్షికోత్సవం

దైవమార్గంలో అందరూ నడవాలి : మహారాజ్

ప్రవచనాలు చేస్తున్న బంజారా కాశీ పీఠాధిపతి బాబూసింగ్ మహారాజ్

కంగ్టి, నవంబరు 16, ప్రభాతవార్త: ప్రతి వ్యక్తి దైవ మార్గంలో నడవాలని, పెద్దలను గౌరించాలని బంజారా కాశీ పీఠాధిపతి బాబూసింగ్ మహారాజ్ అన్నారు. మండలంలోని రాజారాం తండాలో బుధవారం దుర్గ భవాని సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవంను గిరిజనులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం రాత్రికి భజన, జాగరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బం జారా కాశీ పీఠాధిపతి బాబూసింగ్ మహారాజ్ మాట్లాడుతూ క్రమ శిక్షణతో మసులుకుంటే భవిష్యత్తు బంగారు మయం కావడం ఖాయమన్నారు. వార్షికోత్సవంలో తండా వాసులతో పాటు పరిసర తండా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శ్యామ్ రావ్ మహారాజ్, తండా నాయక్‌లు కారోబారి, సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి సభ్యులు, గణేష్ సేవ యూత్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

మంజీరా విద్యాలయంలో మాక్ పోలింగ్

మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 16, ప్రభాతవార్త ఃఃః